సాక్షి
కాకినాడ

గురువారం । 26 । అక్టోబర్ । 2023



హోమానికి విరాళం

సఖినేటిపల్లి:అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో నారసింహ సుదర్శన హోమానికి ఎస్.సూర్య నారాయణరాజు, భవాని కుమారి దంపతులు(భీమవరం) బుధవారం రూ.1,00,000 విరాళం అందజేశారు.



డెల్టాలకు నీరు విడుదల

ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు బుధవారం 14,100 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 4,300, మధ్య డెల్టాకు 2,600, పశ్చిమడెల్టాకు 7,200 క్యూసెక్కుల నీటిని వదిలారు.

అధికమైతే సంహారకమే!



పంటల్లో చీడపీడలను సమర్థవంతంగా నివారించాలంటే సస్యరక్షణ పద్ధతులు పాటించాలి. సస్యరక్షణ మందుల వాడకంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే మార్కెట్లో లభ్యమయ్యే సస్యరక్షణ మందులను వాడాలి.

8లో

న్యూస్‌రీల్

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

కిర్లంపూడి: స్థానిక కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఐవీఆర్ వరలక్ష్మి (10వ తరగతి), ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సీహెచ్ మంగాదేవి (ఇంటర్ ఫస్టియర్) ఇటీవల చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖోఖో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చదలవాడ బాబీ, వైఎంఎస్‌సీ అధ్యక్షులు పెంటకోట నాగబాబు బుధవారం తెలిపారు.

21 చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

కాకినాడ క్రైం: జిల్లా వ్యాప్తంగా గురువారం 21 కేంద్రాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ బుధవారం తెలిపారు. అవి ఎక్కడంటే, జెడ్పీహెచ్ స్కూల్-తాళ్లరేవు, జెడ్పీహెచ్ స్కూల్- మామిడాడ, ఎంపీపీఎస్ సీహెచ్ పేట-సెలపాక, గ్రామసచివాలయం-వలసపాకల, యూపీ స్కూల్-ఎస్.తిమ్మాపురం, గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో-చినబ్రహ్మదేవం, సచివాలయం-రాపర్తి, పంచాయతీ కార్యాలయం-ఏలూరు, ఎంపీయూపీ స్కూల్ - గిడజాం, ఎంపీపీఎస్-వేట్లపాలెం, పాత ఎంపీపీ స్కూల్-కోరింగ, గ్రామ సచివాలయం-శృంగవృక్షం, ఆరోగ్య కేంద్రం-హంసవరం, కమ్యూనిటీ హాలు-ఎండపల్లి, గ్రామసచివాలయం-గొర్రిపూడి, సచివాలయం-పెద్దనాపల్లి, జెడ్పీహెచ్ఎస్-రామేశ్వరం, యూపీహెచ్‌సీ సంజయ్ నగర్-కాకినాడ, యూపీహెచ్‌సీ ఎన్‌టీఆర్ నగర్ నార్త్ వింగ్- కాకినాడ, యూపీహెచ్‌సీ నేతాజీ పార్క్-కాకినాడ, యూపీహెచ్‌సీ కోకిలావాణి హాస్పటల్ రోడ్డు-గొల్లప్రోలు.

విజిలెన్స్ తనిఖీలు

తుని రూరల్: మండలంలోని రేఖవానిపాలెం ఎంఎల్ఎస్ పాయింట్‌లో చౌకధరల దుకాణాలు ద్వారా అందించే సరుకులు, రికార్డులను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసినట్టు మండల ఎంఎస్ఓ ఎస్.కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం పదిన్నర గంటల నుంచి రాత్రి పది గంటలు వరకు నిత్యావసర సరుకులను లెక్కించి, అందుకు సంబంధించిన రికార్డులను సరిచూశారు. పంచదార, నూనె, బెల్లం, అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే ఫోర్టిఫైడ్ రైస్ (బియ్యం), రాగి పిండిలో వ్యత్యాసాలు గుర్తించినట్టు ఆయన తెలిపారు. ఫోర్టిఫైడ్ రైస్, పంచదార, బెల్లం, అర కేజీ పామ్ ఆయిల్ ప్యాకెట్లు అధనంగా ఉన్నట్టు గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో రూపొందించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.

20 ఏళ్ల తర్వాత బిడ్డల చెంతకు

నిడదవోలు : మతిస్థిమితం కొల్పోయి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ తల్లి 20 ఏళ్ల తర్వాత బిడ్డల చెంతకు చేరింది. వివరాలు ఇలా. కాకినాడ సూర్యానారాయణపురంలో నివాసముంటున్న దొడ్డి వీరభద్రరావు, అలివేలు దంపతులకు కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. 2003లో అలివేలు మతిస్థిమితం కొల్పోయింది. ఇంటి నుంచి వెళ్లి తప్పిపోయింది. ఆమె నిడదవోలుకు చేరుకుంది. అప్పటి నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్, రైల్వేస్టేషన్ సెంటర్‌లో కాలం వెల్లదీస్తోంది. ఇటీవల నిడదవోలు సీఐ వెంకటేశ్వరరావు ఈమె పరిస్థితి చూసి చలించిపోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న సుమారు 60 ఏళ్ల అలివేలుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు సార్లు చికిత్సచేయించారు. అడ్రస్ కూడా చెప్పలేకపోతుండటంతో అలివేలు ఫొటోతో పరిస్థితిని వివరిస్తూ నిడదవోలు మహిళా పోలీస్ గ్రూపుల్లో పోస్టు పెట్టించారు. ఈ గ్రూపు ద్వారా ఆ పోస్టు కాకినాడ సబ్ డివిజన్ మహిళా పోలీస్ గ్రూపుల్లోకి చేరింది. అలివేలు కుమార్తె దొడ్డి వెంకట పద్మావతి మహిళా పోలీస్‌గా పనిచేస్తోంది. ఈమె బుధవారం ఆ పోస్టు చూసింది. తల్లి అలివేలుగా గుర్తించింది. ఇద్దరు అన్నలతో విషయం చెప్పింది. వారు నిడదవోలు చేరుకుని తల్లిని కలిశారు. ఎన్నో ఏళ్ల తర్వాత తల్లిని చూసిన వారి ఆనందానికి అవధులు లేవు. పోలీసులు అలివేలును బిడ్డలకు అప్పగించారు. పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. చొరవ తీసుకున్న నిడదవోలు సీఐ వెంకటేశ్వరరావుకు అలివేలు బిడ్డలు వీరేంద్ర, పద్మావతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

గోరంట్లకు గౌరవమేదీ..?



- టీడీపీ, జనసేన సమన్వయ భేటీలో దక్కని చోటు
- పార్టీ ఆవిర్భావం నుంచీ ఉన్నా పట్టని వైనం
- రాజమహేంద్రవరం రూరల్ స్థానానికి జనసేన సెగ ?
- అవమానంతో రగిలిపోతున్న బుచ్చయ్య వర్గం

సాక్షి, రాజమహేంద్రవరం: టీడీపీ, జనసేన సమన్వయ భేటీలో తెలుగుదేశం సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరికి అవమానం జరిగిందా..? కీలక సమావేశంలో స్థానం కల్పించకపోవడం వెనుక వేరే మతలబు ఉందా? పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నా జూనియర్లను అందలం ఎక్కించి ఆయన గుర్తింపును హరిస్తున్నారా? రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం జనసేనకు కేటాయించేందుకే ఇలా వ్యవహరిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది రాజకీయ విశ్లేషకుల నుంచి.

ఇదీ సంగతి..

స్కిల్ కుంభకోణంలో అరెస్టయి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రిమాండ్ అనుభవిస్తున్న నేపథ్యంలో ఇటీవల టీడీపీ, జనసేన నేతల ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇరు పార్టీల నుంచి 14 మంది సభ్యులతో కూడిన కమిటీ సుమారు 3 గంటల పాటు భేటీ అయింది. కమిటీలో పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కంటే సీనియర్ అయిన రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి చోటు లభించలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే చేదు అనుభవమే ఎదురైంది. తన కంటే పార్టీలో జూనియర్లు నిమ్మల రామానాయుడు, తంగిరాల సౌమ్య, చివరకు కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వచ్చిన వలస నేత పితాని సత్యనారాయణకు కూడా కమిటీలో స్థానం కల్పించడంతో బుచ్చయ్య అభిమానులు అగ్గిమీద గుగ్గిలమవుతున్నట్లు సమాచారం. సీనియర్ నేతకు తగిన గౌరవం, గుర్తింపు దక్కకపోవడంతో టీడీపీపై వీరి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలిసింది. 25 ఏళ్లకు పైగా ఎమ్మెల్యేగా వ్యవహరించిన వ్యక్తి పార్టీ బలోపేతం, ఉమ్మడి వ్యూహాలపై సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కూడా పనికిరారా? అని ప్రశ్నిస్తున్నారు.

పొత్తు సెగ తగిలిందా?

టీడీపీ, జనసేన పొత్తు సెగ మొట్టమొదటిగా రూరల్ ఎమ్మెల్యే గోరంట్లకు తగిలిందన్న భావన టీడీపీ శ్రేణుల్లో నెలకొంది. పొత్తు కుదిరితే రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానం జనసేనకు కేటాయిస్తారన్న ప్రచారం ఆది నుంచీ సాగుతోంది. జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ రూరల్ స్థానం నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. అధినేత పవన్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని, ఆరునూరైనా రూరల్ స్థానం తనకే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టీడీపీ ఉన్న పరిస్థితుల్లో జనసేన అభ్యర్థనకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వక తప్పని పరిస్థితి. సీనియర్ నేత బుచ్చయ్యకు పార్టీలో సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఈ ప్రచారానికి ఇది మరింత బలం చేకూరుస్తోంది. ఇదే జరిగితే బుచ్చయ్యకు భంగపాటు తప్పదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నియోజకవర్గానికే పరిమితం

చంద్రబాబు అరెస్టయి సెంట్రల్ జైలుకు వచ్చిన నాటి నుంచీ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కుటుంబానికి టీడీపీలో కొంత ప్రాధాన్యత పెరిగినట్లు ఆపార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. చంద్రబాబు జైలు జీవితం నేపథ్యంలో బాబు కుటుంబం రాజమహేంద్రవరంలోనే బస చేస్తోంది. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణిలు ఇక్కడి నుంచే ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. వీటన్నింటికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్త ఆదిరెడ్డి వాసు సారథ్యం వహిస్తున్నారు. లోకేష్ క్యాంప్ కార్యాలయం వద్ద కూడా ఈయన తన ముద్ర చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిణామం బుచ్చయ్యకు మరింత భంగపాటుకు గురయ్యేలా చేస్తోంది. రూరల్ అసెంబ్లీ స్థానం లేకపోతే సిటీ టికెట్ ఆశిద్దామంటే అప్పారావు కుటుంబం ఏకు మేకు అయిందన్న చందంగా మారింది పరిస్థితి. చేసేది లేక బుచ్చయ్య చౌదరి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చేపట్టే కార్యక్రమాల్లో సింహభాగం తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు.

ఆది నుంచీ ఆధిపత్య పోరే..

బుచ్చయ్య, ఆదిరెడ్డి అప్పారావు వర్గాల మధ్య ఆది నుంచీ ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. రూరల్ ఎమ్మెల్యే అయినా ఆయన దృష్టంతా సిటీపైనే ఉండేది. పార్టీలో సీనియరైనా తనను కాదని ఇతరులను ప్రోత్సహిస్తున్నారని ఆవేదన చెందేవారు. ఈ విషయాన్ని ఆయన అనేక సందర్భాలలో వెళ్లగక్కిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఆదిరెడ్డి వర్గం సైతం ఆయనకు దీటుగా జవాబు ఇస్తూనే సిటీలో బలపడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

ములాఖత్‌లోనూ శృంగభంగమే

సెంట్రల్ జైల్లో ఉన్న బాబుతో ములాఖత్‌లోనూ బుచ్చయ్యకు అవమానమే ఎదురైంది. పార్టీ అధినేతను జైలులో కలిసే అవకాశం ఒక్కసారి కూడా దక్కలేదు. తెలంగాణ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన నేతలు బాబు కుటుంబ సభ్యులతో పాటు వెళ్లి ములాఖత్ అవుతున్నారు. స్థానికంగా ఉన్న, సీనియర్ నేతను ఒక్కసారి కూడా పిలవకపోవడంతో పార్టీ బుచ్చయ్యకు ఎంత ప్రాధాన్యం ఇస్తోందో తేటతెల్లమవుతోందని ఆయన వర్గీయులు లోలోన మదనపడుతున్నారు.

నేడు దివాన్‌చెరువుకు సీఎం జగన్



- జక్కంపూడి గణేష్ రిసెప్షన్‌కు హాజరు
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



రిసెప్షన్ వద్ద ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం దివాన్ చెరువుకు రానున్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ వివాహ రిసెప్షన్‌కు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరు కె. మాధవీలత, ఎస్పీ జగదీష్, తదితర అధికారులు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇక్కడి డీవీబీ రాజు లేఅవుట్‌లో సోదరుడు గణేష్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జక్కంపూడి రాజా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

సీఎం పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఉదయం 11.15 గంటలకు దివాన్‌చెరువులోని డీవీబీ రాజు లేఅవుట్‌కి చేరుకుంటారు., పది నిమిషాల పాటు స్థానికంగా ప్రజాప్రతినిధులతో మాట్లాడతారు. 11.30 గంటలకు రిసెప్షన్ వేదికకు చేరుకుని గణేష్ దంపతులను ఆశీర్వదిస్తారు. అనంతరం హెలీపాడ్ వద్దకు చేరుకుని 11.55 గంటలకు తాడేపల్లికి తిరిగి హెలికాప్టర్‌లో బయలుదేరుతారు.

30న రత్నగిరిపై పలు నిర్మాణాల ప్రారంభం

- సత్యగిరిపై 'శివసదన్' తో పాటు డార్మెట్రీ, ఆదిశంకరమార్గ్ ప్రారంభోత్సవం
- వనదుర్గ ఆలయం రోడ్డుకు శంకుస్థాపన



శివసదన్ సత్రానికి తుది మెరుగులు దిద్దుతున్న కార్మికులు



ఆదిశంకర మార్గ్ రోడ్డును పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ఈఓ చంద్రశేఖర్ అజాద్

అన్నవరం: స్థానిక వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో రూ.20 కోట్లతో నిర్మించిన శివసదన్ సత్రం, రూ.2 కోట్లతో దాత నిర్మించిన డార్మెట్రీ, రూ.1.20 కోట్లతో నిర్మిస్తున్న ఆదిశంకర మార్గ్ రోడ్డును ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ తెలిపారు. వీటితో పాటు మొదటి ఘాట్‌రోడ్ నాలుగో మలుపు నుంచి వనదుర్గ ఆలయం వరకూ నిర్మిస్తున్న రోడ్డుకు, సత్యగిరి, రత్నగిరి రోడ్డు జంక్షన్‌లో నిర్మించనున్న ఆదిశంకరాచార్య విగ్రహానికి శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించనున్నట్టు ఈఓ చంద్రశేఖర్ అజాద్ బుధవారం తెలిపారు. సత్యగిరిపై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూ.20 కోట్లతో నిర్మించిన 138 గదుల శివసదన్ సత్రం నిర్మాణ పనులు పూర్తయ్యాయని ఈఓ చెప్పారు. అలాగే దాత పెన్మాడ రాజామణి రూ.రెండు కోట్లతో నిర్మించిన డార్మెట్రీ కూడా ప్రారంభోత్సవానికి సిద్ధమైందన్నారు. ప్రకాష్ సదన్ సత్రం మీద శంఖు చక్ర నామాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

పనుల పరిశీలన

దేవస్థానంలో చేపట్టిన వివిధ నిర్మాణ పనులను ఈఓ చంద్రశేఖర్ అజాద్ బుధవారం పరిశీలించారు. విజయవాడ కనకదుర్గ గుడిలో దసరా ఉత్సవాలకు ఫెస్టివల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన బుధవారం అన్నవరం దేవస్థానానికి వచ్చారు. కొండ దిగువన సత్యదేవుని నమూనా ఆలయ నిర్మాణ పనులు, ఆదిశంకర మార్గ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ రోడ్డుకు కుడివైపున రక్షణ గోడ నిర్మించాలని, కనీసం రెండు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కేశఖండన శాల షెడ్డు, శంఖుచక్రనామాల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈఓ వెంట ఇంజినీరింగ్ ఈఈ నరసింహ రెడ్డి, డీఈ రాంబాబు, సూపరింటిండెంట్ ఐవీ రామారావు, ఆదిశంకర మార్గ్ రోడ్డు కాంట్రాక్టర్ డీవీ సుబ్బరాజు, వ్రతపురోహిత సంఘం నాయకుడు నాగాభట్ల రవిశర్మ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సామాజిక విప్లవం

బీసీ సంక్షేమశాఖ మంత్రి వేణు



సాక్షి ప్రతినిధి, కాకినాడ: రాజకీయాల్లో సామాజిక విప్లవం వైఎస్సార్ సీపీలోనే చూస్తున్నామని జనం విశ్వసిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చెప్పారు. కాకినాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రేపటి నుంచి తలపెట్టిన సామాజిక యాత్ర ద్వారా చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలూ ఎలా నష్టపోయాయో ప్రజలకు తెలియచేస్తామన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి జగన్ ఆయా వర్గాలకు చేసిన మేలును వివరిస్తామన్నారు. ప్రజలనే కాదు, రాజకీయాలు, వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారని ఆక్షేపించారు. అబద్ధం అంటే చంద్రబాబు అని ఇప్పటికే ప్రజలు గుర్తించారన్నారు. నిజం ఎన్నడూ మాట్లాడని ఈయన నాటకాలు ఇక సాగవన్నారు. ప్రజలు నిజానికి ప్రతినిధిగా జగన్‌ను భావించి గెలిపించారు. చంద్రబాబు అబద్ధం-జగన్ నిజం అన్న విషయం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలిసిందేనని వేణుగోపాలకృష్ణ చెప్పారు. తెలుగుదేశం, జనసేన పార్టీల కలయిక అనైతిక సంపదకు ప్రతిరూపంగా అభివర్ణించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బీసీలను పైకి తీసుకువస్తోన్న జగన్మోహన్‌రెడ్డిని ఇబ్బంది పెట్టే లక్ష్యంగా ఆ రెండు పార్టీలు కలిసి వస్తున్నాయన్నారు. టీడీపీకి బీసీలపై ఉన్న చులకనభావం ఏ స్థాయిలో ఉందో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి వేదికలపై ఇచ్చే గౌరవంతోనే అర్థమవుతోందన్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా నియమించినా ఆయనకు సముచిత స్థానం దక్కడం లేదన్నారు. జగనాసుర అనే పదం వాడిన లోకేష్ నాలుగున్నరేళ్ల క్రితం ఈ రాష్ట్ర ప్రజలు జరుపుకున్న నారాసుర వధను మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు. దసరా సందర్భంగా మరోసారి నారాసుర వధను రాష్ట్ర ప్రజలు జరుపుకున్నారన్నారు. దివంగత నేత ఎన్టీఆర్‌కు ఆత్మ క్షోభను మిగిల్చిన చంద్రబాబుకు మద్దతుగా భువనేశ్వరి నిజాన్ని గెలిపించండి అంటూ యాత్ర చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు.

వ్రత మండపాల్లో బెంచీల ఏర్పాటు



బెంచీ మీద కూర్చుని సత్యదేవుని వ్రతమాచరిస్తున్న భక్తులు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో వ్రతాలాచరించే వృద్ధులు, వికలాంగులు, కాళ్ల వ్యాధిగ్రస్తులు కింద కూర్చుని వ్రతాలాచరించడానికి గతంలో ఇబ్బంది పడేవారు. ఇకపై వారి కష్టాలు తీరనున్నాయి. ప్రతి వ్రత మండపంలో భక్తులు కూర్చునేందుకు ఎత్తయిన బెంచీలు, వాటికి ఎదురుగా వ్రతం నిర్వహించుకునేందుకు మరో బెంచీలను ఈఓ చంద్రశేఖర్ అజాద్ ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు బెంచీల మీద కూర్చుని వ్రతాలాచరించే వీలు కలిగింది. గతంలో కూడా కొందరు ప్లాస్టిక్ స్టూల్స్ మీద కూర్చుని వ్రతాలు చేసుకునేవారు. కాగా వారు కూర్చునే స్టూల్స్ ఎత్తుగానూ, వ్రతగా వంచా మీద సత్యదేవుడు దిగువన ఉండడంతో సెంటిమెంట్‌గా ఫీలయ్యేవారు. పరిస్థితిని గమనించిన ఈఓ చంద్రశేఖర్ అజాద్ టెండర్ ద్వారా సుమారు 500 బెంచీలను తయారు చేయించి అన్ని వ్రత మండపాల్లో వేయించారు. దీంతో వృద్ధులు, వికలాంగులు వీటిపై కూర్చుని వ్రతాలాచరిస్తున్నారు.


దీపావళిని సురక్షితంగా జరుపుకొందాం

- కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ సతీష్‌కుమార్
- కార్యాచరణపై అధికారులతో సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: రానున్న దీపావళి పండుగను సురక్షిత వాతావరణంలో జరుపుకొనేలా ప్రమాదాలకు తావులేని పటిష్ఠ ఏర్పాట్లు, జాగ్రత్తలతో బాణసంచా విక్రయాలను అనుమతించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను కోరారు. కాకినాడ కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, కలెక్టర్ కృతికా శుక్లా సంయుక్తంగా వివిధ శాఖల అధికారులతో దీపావళి ఏర్పాట్ల పర్యవేక్షణపై ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది వినాయక చవితి, దసరా పండగలను సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించినట్టే దీపావళికి కూడా పటిష్ఠ కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ కోరారు. అనుమతి లేకుండా ఎవరూ బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు నిర్వహించకుండా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు నిశితమైన నిఘా, ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలన్నారు. అనుమతి పొందిన కేంద్రాలు అన్ని ప్రామాణిక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. పండగకు ముందు మూడు రోజుల పాటు మాత్రమే బాణసంచా విక్రయాలను, నిర్ధిష్ట వేళల్లో అనుమతించాలని, ఇందుకు సురక్షితమైన, బహిరంగ ప్రదేశాలను ఈ నెల 30వ తేదీ లోగా గుర్తించి, తాత్కాలిక అనుమతులు జారీ చేయాలని సూచించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎస్పీ, ఫైర్ ఆఫీసర్, మండల స్థాయిలో తహసీల్దార్, ఫైర్ హౌస్ ఆఫీసర్, ఫైర్ సిబ్బంది అనువైన, సురక్షితమైన మైదానాలను పరిశీలించి విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించాలని ఆదేశించారు. ఈ కేంద్రాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు సులువుగా సంచరించేందుకు వీలుగా 6 మీటర్ల వెడల్పు మార్గం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పెంకు చిచ్చుబుడ్లు వంటి నిషేధిత బాణసంచా సామగ్రి, శబ్ద, వాయు కాలుష్యం కలిగించే వస్తువులను విక్రయించకుండా పర్యవేక్షించాలన్నారు. బాణసంచా అధిక ధరలకు విక్రయించకుండా వాణిజ్యపన్నులు, లీగల్ మెట్రాలజీ అధికారులు ఎంఆర్పీ ధరలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ అక్రమ బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలను నిరోధించేందుకు పటిష్ఠమైన సమాచార వ్యవస్థ అవసరమని, ఇందుకు రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు వలంటీర్ వ్యవస్థ సహకారాన్ని ఉపయోగించుకోవచ్చని సూచించారు. బాణసంచా అక్రమ తయారీదారులపై తీసుకునే చర్యలు, విధించే శిక్షలను వివరించాలన్నారు. సమావేశంలో డీఆర్వో కె. శ్రీధర్‌రెడ్డి, ఆర్డీవో ఈట్ల కిశోర్, కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు మురళీకృష్ణారెడ్డి, కె.లతాకుమారి, జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్.సురేంద్ర ఆనంద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి.సందీప్, డీఎం హెచ్‌వో కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పావని, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ సత్యకుమారి ఎంహెచ్‌వో పృథ్వీచరణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న డీఐజీ అశోక్‌కుమార్

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా

ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్

పెద్దాపురం: స్థానిక సీఐ కార్యాలయంలో ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్ బుధవారం తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌తో కలిసి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దాపురం సీఐ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. రేంజ్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలీస్ సిబ్బంది భద్రతకు శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. గతంలో దొంగల చేతిలో మృతి చెందిన కుటుంబానికి సీఎం సహాయ నిధి రూ.30 లక్షలు అందజేశామన్నారు. గంజాయి అక్రమ రవాణాపై పూర్తి దృష్టి సారించామన్నారు. దీని నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. గంజాయి రవాణాకు సంబంధించి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14500 కాల్ చేసి తెలియజేయాలన్నారు. సైబర్ నేరాల అదుపునకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు సిబ్బందిని నియమించామన్నారు. ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సైబర్ నేరాలపై తక్షణం స్పందించేందుకు 10309 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచామన్నారు. పెద్దాపురం స్టేషన్‌కు మరో సీఐ, ఇరువరు ఎస్ఐలను నియమిస్తామన్నారు. డీఎస్పీ లతాకుమారి, సీఐ రవికుమార్, దుర్గాప్రసాద్; ఎస్ఐలు వెలుగుల సురేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేటి నుంచి డెల్టా కాలువలకు ఫ్లషింగ్ ఆపరేషన్



తూర్పుడెల్టా స్కవర్ స్లూయిజ్ వద్ద నిర్వహిస్తున్న ఫ్లషింగ్ ఆపరేషన్ (ఫైల్)

ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు సంబంధించి గురువారం నుంచి శనివారం వరకు ఫ్లషింగ్ ఆపరేషన్ నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ ఈఈ ఆర్.కాశీవిశ్వేశ్వరరావు తెలిపారు. గురువారం పశ్చిమ డెల్టా, శుక్రవారం మధ్య డెల్టా, శనివారం తూర్పుడెల్టా స్కవర్ స్లూయిజ్ వద్ద ఫ్లషింగ్ ఆపరేషన్ నిర్వహించనున్నామన్నారు. వరదల సీజన్‌లో గేట్ల వద్దకు వచ్చి చేరిన మట్టి, చెత్త ఫ్లషింగ్ ఆపరేషన్ ద్వారా దిగువకు కొట్టుకుపోతుందన్నారు. దీనిద్వారా రానున్న రబీలో నీటిసరఫరాకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఈఈ కాశీ విశ్వేశ్వరరావు వెల్లడించారు.

జాతీయ పోటీలకు ఇద్దరు యోగా విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

అమలాపురం టౌన్: స్థానిక శ్రీస్వామి వివేకానంద యోగాశ్రమం విద్యార్థులు పితాని దినేష్ నాగశ్రీ మణికంఠ, తోట రూపేష్ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ఆ యోగాశ్రమ యోగా గురువు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 24న విశాఖపట్నంలో జరిగిన నేషనల్ సెలెక్షన్స్‌లో పాల్గొని విజేతలయ్యారు. ఈ నెల 30వ తేదీన పూణెలో జరగనున్న జాతీయ యోగా పోటీల్లో వారు పాల్గొంటారు.

అధికమైతే సంహారకమే!

- తగిన మోతాదులో క్రిమిసంహారక మందులు వాడాలి
- విచ్చలవిడిగా వాడితే అనర్థాలే
- కొనుగోలు సమయంలో రసీదు తప్పనిసరి



ఎస్.విజయకుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, కాకినాడ



పంటపై పురుగు మందులను పిచికారీ చేస్తున్న రైతు

పాడి-పంట

కాకినాడ సిటీ: పంటల్లో చీడపీడలను సమర్థవంతంగా నివారించాలంటే సస్యరక్షణ పద్ధతులు పాటించాలి. సస్యరక్షణ మందుల వాడకంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే మార్కెట్లో లభ్యమయ్యే సస్యరక్షణ మందులను వాడాలి. రైతులు సస్యరక్షణ మందుల కొనుగోలు, వాడకంలో వ్యవసాయాధికారి సూచనలను పాటిస్తూ సరైన మందులను కొనుగోలు చేసి పిచికారీ చేస్తే ప్రయోజనం ఉంటుంది. సస్యరక్షణ మందులు కొనుగోలు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలను జిల్లా వ్యవసాయాధికారి ఎస్.విజయకుమార్ వివరించారు.

మందుల కొనుగోలులో గుర్తుంచుకోవలసిన విషయాలు

- ఒకే మందు పొడిగాను, నీటిలో కరిగే ద్రావకంగాను, గుళికల రూపంలో లభ్యమవుతున్నప్పుడు తెగులు, పంట దశ, నీటి లభ్యత, సమస్య తీవ్రతను బట్టి ఎన్నుకోవాలి.
- రైతులు, వ్యవసాయాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫారసు మేరకు కల్తీలేని మందులను లైసెన్స్ పొందిన డీలర్ల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి. కొనేటప్పుడు గడువు తేదీని గమనించాలి. మందులు కొనే ముందు పూర్తి వివరాలతో ఉన్న రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి.
- ఆహార పదార్థాలతో పాటుగా మందులను తీసుకుపోకూడదు. రెండు మూడు మందులు అందుబాటులో ఉండి ఎన్నుకొనే అవకాశం ఉన్నప్పుడు ఆ మందు డబ్బాపై త్రిభుజాకారంలో ఉన్న రంగును బట్టి తక్కువ హాని కలిగించే మందు ఎన్నుకోవాలి.
- మందు ప్యాకింగ్‌పై రంగును బట్టి వాటిని నాలుగు విధాలుగా వర్గీకరించారు. ఎరుపు రంగు ఉంటే అత్యధిక విషపూరితం. పసుపు రంగు ఉంటే అధిక విషపూరితం. నీలం రంగు ఉంటే మోస్తరు విషపూరితం. ఆకుపచ్చ రంగు ఉంటే కొద్దిపాటి విషపూరితం అని నిర్ధారించుకోవాలి.
- లేబుల్ క్లెయిమ్‌ను బట్టి మందును ఎన్నుకోవాలి. అంటే ఏ పంటపై, ఏ తెగులుకు సిఫారసు చేశారో ఆ మందు వాడాలి. సాధ్యమైనంత వరకు తక్కువ కాలంలో విష ప్రభావం కోల్పోయే సస్యరక్షణ మందులను వాడాలి.
- కొనుగోలు చేసిన మందు డబ్బాగాని, ప్యాకెట్‌గాని పదిలంగా ఉంటే చిల్లులు లేక కొత్త ప్యాక్, గడువు నిర్ధారించుకొని తీసుకోవాలి.
- క్రిమిసంహారక మందులు ఆహార పదార్థాలపై పడితే వాటిని తినకుండా పారేయాలి.
- ప్రతి పురుగు మందుకు సంబంధించిన వాడకం పద్ధతి, నిల్వ, అలాగే నాశనం చేసే పద్ధతులను గురించిన సమాచారం తప్పనిసరి. డబ్బాపైన విధిగా సస్యరక్షణ మందు పేరు (బ్రాండ్ పేరు), తయారీదారుని పేరు, చిరునామా, రిజిస్ట్రేషన్ నంబరు, రసాయన మోతాదు, భౌతిక స్థితి, బ్యాచ్ నంబరు, బరువు, తయారీ తేదీ, వాడేందుకు చివరి తేదీ, విరుగుడు సమాచారం, హెచ్చరికల గుర్తులు, ఎరుపు లేదా పసుపు లేదా నీలం లేదా ఆకుపచ్చ త్రిభుజాలు ఉండాలి.

కాకినాడ జిల్లాలో వివిధ పంటలు

పంట రకం	విస్తీర్ణం (హెక్టార్లలో)
వరి	92,082
మొక్కజొన్న	238
కందులు	153
మినుములు	1,125
చెరకు	3,755
ప్రత్తి	4,095

ఖాళీ డబ్బాలను నాశనం చేయాలి

- ఖాళీ మందు డబ్బాలను నేలలో పూడ్చిగానీ, కాల్చిగానీ నాశనం చేయాలి. ఖాళీ డబ్బాలను నీరు నింపడానికి, ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించకూడదు. మందు కంట్లో పడితే వెంటనే నీటితో కడిగి వైద్యుడిని సంప్రదించాలి.
- విష ప్రభావానికి లోనైన మందు వివరాలు వైద్యునికి తెలిపేందుకు మందు డబ్బాను, కరపత్రాన్ని తీసుకుపోయి చూపించాలి.
- పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలి. వాడేసిన మందు డబ్బాలను నీటి కుంటల దగ్గర, పొలంలో ఎక్కడంటే అక్కడ వదిలేయకూడదు. పొలంలో నిర్ధారించిన చోట జలాశయాలకు దూరంగా గుంత తవ్వి మందు డబ్బాలను పూడ్చి పెట్టాలి.
- నిషేధించిన మందులను వాడరాదు

మందుల నిల్వలో జాగ్రత్తలు ఇలా..

- మందులను నీడలో నిల్వ చేయాలి. నిల్వ చేసే అల్మారాలకు తాళాలు వేసి పిల్లలకు, పెంపుడు జంతువులకు దూరంగా ఉంచాలి.
- ఆహార పదార్థాలతోగానీ, పశువుల మేతతోగాని, దాణాలతో కాని మందులను కలిపి నిల్వ చేయకూడదు. మందు డబ్బా మూతను నోటితో తీయకూడదు.
- రైతులు పురుగు మందు ద్రావణాన్ని తయారు చేసేటప్పుడు చేతులకు తొడుగులు ధరించాలి.
- నేరుగా స్ప్రేయర్ ట్యాంక్‌లో మందు ద్రావణాన్ని తయారు చేయడం మంచి పద్ధతి కాదు. ముందుగా బకెట్లోగాని, పాత్రలో గానీ సిఫారసు మేరకు కలిపి మందు ద్రావణాన్ని తయారు చేసుకోవాలి.
- మందును గొట్టాల్లోకి నోటితో పీల్చకూడదు. దీనివల్ల మందు కడుపులోకి పోయే ప్రమాదం ఉంది. మందులను పిచికారీ చేసేటప్పుడు లేదా చల్లేటప్పుడు చల్లే వ్యక్తి తలపై టోపీ, ముఖానికి మాస్క్, చేతులకు తొడుగులు, కళ్లకు జోడు, మిగిలిన శరీర భాగాలకు పొడగాటి చొక్కా, పాదాలకు బూట్లు ధరించాలి. మందులను పిచికారీ చేసేటప్పుడు పొగతాగడం, తినడం, నమలడం వంటివి చేయకూడదు.

సముద్రంలో బోటు బోల్తా

రూ.1.5 లక్షల ఆస్తినష్టం



సముద్రంలో బోల్తాపడిన బోటు

కొత్తపల్లి: సముద్రంలో వేటకు వెళ్లి తిరిగి వస్తున్న బోటు బుధవారం ప్రమాదవశాత్తూ బోల్తా పడింది. మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం.. మూలపేటకు చెందిన మల్లె అప్పారావు బోటుపై బుధవారం తెల్లవారుజామున అతనితో పాటు మరో ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తీర ప్రాంతం సమీపంలో సముద్రంలో అలల తాకిడికి బోటు బోల్తా పడింది. తోటి మత్స్యకారుల సాయంతో మత్స్యకారులు తీరానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో బోటు, వలలు దెబ్బతినగా సుమారు రూ.1.5 లక్షల నష్టం వాటినట్లు మత్స్యకారులు తెలిపారు.

యువతి అదృశ్యం

అంబాజీపేట: ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు బుధవారం తెలిపారు. పుల్లేటికుర్రుకు చెందిన 19 ఏళ్ల యువతి ఈ నెల 24వ తేదీ రాత్రి ఇసుకపూడిలో ఉంటున్న నానమ్మ ఇంటికి వెళ్లి వస్తానని స్కూటీపై వెళ్లింది. ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో యువతి వద్ద ఉన్న సెల్‌కు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దాంతో ఇసుకపూడి వెళ్లినా అక్కడకు రాలేదని చెప్పగా వెతకడం ప్రారంభించారు. అల్లవరం మండలం బోడసుకుర్రు వంతెనపై స్కూటీ, సెల్‌ఫోన్ గుర్తించారు. ఆ యువతి గోదావరిలోకి దూకిందా? లేక ఎటైనా వెళ్లిందా? అనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. యువతి తండ్రి మోహనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ వరప్రసాద్ తెలిపారు.

వేలం రద్దు చేసిన డీసీసీబీ అధికారులు



డీసీసీబీలో నిర్వహించిన వేలం పాటలో పాల్గొన్న పాటదారులు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): డీసీసీబీలో రుణం తీసుకొని చెల్లించకపోవడంతో తనఖా పెట్టిన ఆస్తిని వేలంలో విక్రయించేందుకు కాకినాడ డీసీసీబీలో బుధవారం నిర్వహించాల్సిన బహిరంగ వేలాన్ని అనివార్య కారణాలతో రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 33 సెంట్ల స్థలానికి సంబంధించిన వేలం పాటదారులు అభ్యంతరాలు తెలపడంతో డీసీసీబీ ఓఎస్‌డీ కృష్ణకృతి రద్దు చేశారు. వేలానికి పెట్టిన షరతులతో ఆ స్థలం దక్కించుకొంటే తాము నష్టపోతామని పలువురు పాటదారులు అధికారులకు వివరించారు. ప్రస్తుతం ఆ స్థలంలో షాపింగ్ కాంప్లెక్సు ఉందని, వాటిని ఖాళీ చేయించి తమకు అప్పగించాలని పాటదారులు అధికారులను కోరారు. షాపులకు మున్సిపల్ పన్నులు బకాయిలు ఉంటే పాడుకొన్న వ్యక్తులే చెల్లించాలన్న నిబంధన సరికాదన్నారు. వీటితోపాటు పలు నిబంధనలు సవరించాలని లేకుంటే తాము పాడుకోలేమని చెప్పడంతో డీసీసీబీ సీఈఓ నరసింహారావు సూచనలు మేరకు ఓఎస్‌డీ కృష్ణకృతి ప్రస్తుత వేలం రద్దు చేశారు. మళ్లీ వేలం ఎప్పుడూ నిర్వహించేది పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ
డివిజనల్ కార్యాలయము, ఫారెస్ట్ కాంప్లెక్స్, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజి ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్ నెం. 0883-2467468
Ref 6.5.01/LB/Sales/2023/ Date : 19-10-2023
వెదురుగెడలు బహిరంగ వేలము ద్వారా అమ్మకము
ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ, రాజమండ్రి డివిజన్ పరిధిలో గల 2023-24 సీజన్‌కు సంబంధించిన వెదురుగెడలు ప్రతి నెల 6, 18వ తేదీలలో సూరిదొండ మరియు 11, 25వ తేదీలలో మారేడుమిల్లి డిపోల నందు ఉదయం 11-00 గంటలకు బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. ఆసక్తి గల దారు రూ.5,000/- లు ధరావత్తు చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనవచ్చును. ఇందుకు సంబంధించిన ఆధార్ కార్డు జతపరచవలెను. వివరములకు పై అడ్రస్‌లో సంప్రదించగలరు. పైన తెలిపిన తేదీలలో సెలవు దినము వచ్చిన యెడల మరుసటి పనిదినం నిర్వహించబడును.
కె.జయశ్రీ, డివిజనల్ మేనేజర్, రాజమహేంద్రవరం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెద్దాపురం: మండలంలోని గోరింట-పులిమేరు గ్రామాల మధ్యలో ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ ఢీ కొని యువకుడు మృతిచెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పెద్దాపురం పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పిఠాపురం మండలం కుమారపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి సుకుమార్ (26) ఇద్దరు స్నేహితులతో కలిసి సామర్లకోట వైపు వెళుతుండగా ప్రత్తిపాడు వైపు వెళుతున్న టిప్పర్ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సుకుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



అయ్యప్పస్వామి (ఫైల్)

కొత్తపేట: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఏడిద అయ్యప్పస్వామి (30) అనే ఇటుకబట్టీ కార్మికుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక ఏఎస్సై ఎ.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మందపల్లి గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి కొన్నేళ్లుగా ఇటుకబట్టీల్లో కూలీగా పనిచేస్తున్నాడు. ఆరేళ్ల క్రితం తనతో పాటు ఇటుకబట్టీలో పనిచేసే విజయనగరం జిల్లాకు చెందిన సంధ్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.మూడేళ్లుగా వారు వాడపాలెంలో నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి తన ఆర్థిక ఇబ్బందుల గురించి భార్యకు చెప్పి బాధపడ్డాడు. అలా అర్ధరాత్రి 12 గంటల వరకూ నిద్రపోలేదు. ఉదయం కిచెన్‌లో ఫ్యాన్ హుక్‌కు ఉరివేసుకుని వేలాడుతుండగా భార్య చూసి అతని బంధువులకు చెప్పగా, వారు వచ్చి కిందికి దించగా అప్పటికే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఏఎస్సై వెంకటేశ్వరరావు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై తెలిపారు.

కోరంగి వంతెన వద్ద వ్యక్తి అదృశ్యం

తాళ్లరేవు: జాతీయ రహదారి 216లోని కోరంగి వంతెన సమీపంలో బుధవారం రచ్చ వీరబాబు అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కాట్రేనికోన మండలం గచ్చకాయలపోర గ్రామానికి చెందిన రచ్చ వీరబాబు బైక్‌పై వెళుతూ కోరంగి వంతెన వద్ద ఆగాడు. బైక్‌ను అక్కడే నిలిపి తన చెప్పులను సైతం అక్కడే విడిచిపెట్టినట్లు తెలిపారు. అయితే వీరబాబు అక్కడ నుంచి అదృశ్యమయ్యాడా, లేక నదిలో దూకి గల్లంతు అయ్యాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇలా ఉండగా వీరబాబు తన సమీప బంధువుకు తాను చనిపోతున్నాను, అని చెప్పి తరువాత ఫోన్ స్విచాఫ్ చేసినట్లు తెలిసింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి యువకుడి మృతి



మృతుడు సాయిరామ్ (ఫైల్)

పెదపూడి: మోటార్ బైక్‌పై వెళుతూ యువకుడు పంట కాలువలో పడి మృతి చెందినట్టు పెదపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. ఎస్సై బుధవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపూడి గ్రామానికి చెందిన ఇంజమూరి శ్రీను కుమారుడు ఇంజమూరి సాయిరామ్ పెదపూడి గ్రామంలోని చేపల చెరువుల వద్ద గుమస్తాగా పనిచేస్తున్నాడు. అయితే ప్రతి రోజూ మాదిరిగానే సాయిరామ్ మోటార్ బైక్‌పై ఈ నెల 24న ఉదయం 8 గంటలకు పనికి వెళ్లాడు. తిరిగి రాత్రికి ఇంటికి రాలేదు. ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువుల ఇంటి వద్ద వెదకగా ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో 25వ తేదీ సాయంత్రం పెదపూడి గ్రామంలోని వేట్లపాలెం వెళ్లే సత్రం వంతెన వద్ద పంట కాలువలో సాయిరామ్ మృతదేహం లభ్యమైంది. ఈ నెల 24వ తేదీ రాత్రి మృతుడు మోటార్ బైక్‌పై వేగంగా వచ్చి చెట్టును ఢీకొట్టి పంట కాలువలో పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు మృతుని తండ్రి శ్రీను ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి తల్లి సత్యవతి, అక్క వీరకనకలక్ష్మి ఉన్నారు.

రత్నగిరిపై భక్తుల రద్దీ



సత్యదేవుని వ్రతాలాచరిస్తున్న భక్తులు

- సత్యదేవుని దర్శించిన 40 వేల మంది
- ఆదాయం రూ.40 లక్షలు
- ఘనంగా ఏకాదశి పూజలు

అన్నవరం: రత్నగిరి సత్యదేవుని ఆలయం బుధవారం వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచి వివిధ ప్రాంతాల భక్తులు స్వామివారి ఆలయానికి తరలి వచ్చారు. వీరంతా సత్యదేవుని వ్రతాలాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పట్టింది. ఆలయ ప్రాంగణం, వ్రత మంటపాలు, విశ్రాంతి మంటపాలు అన్నీ భక్తులతో నిండిపోయాయి. సుమారు 40 వేల మంది భక్తులు సత్యదేవుని దర్శించారు. సత్యదేవుని వ్రతాలు 2,500 జరిగాయి. సత్యదేవుని దర్శించిన భక్తులు స్వామివారి గోకులంలో గోవులకు ప్రదక్షిణ చేసి రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.40 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. అన్నదాన పథకంలో నాలుగు వేల మంది భక్తులకు భోజన సౌకర్యం కలుగజేశారు. దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ అజాద్ దేవస్థానంలో ఏర్పాట్లు పర్యవేక్షించి సిబ్బందికి సూచనలిచ్చారు.

సత్యదేవునికి ఏకాదశి పూజలు

రత్నగిరి వాసుడు సత్యదేవునికి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం ఏడు గంటలకు స్వర్ణ పుష్పార్చన, తొమ్మిది నుంచి 11 గంటల వరకు సహస్ర తులసి దళార్చన ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు వేద పండితులు నీరాజన, మంత్రపుష్పాలు సమర్పించి నివేదనలు చెల్లించారు. ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యం, అర్చకులు సుధీర్, పరిచారకులు పవన్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



REAL ESTATE
■ కాకినాడ, భానుగుడి, 80 అ॥లు మిలట్రీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్‌సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు, శ్రీరామ్ నగర్, శ్రీనగర్, మాధవనగర్‌లలో కలవు. P.A. స్వామి. ✆ : 98481 07949. [R-121]

LAND FOR SALE
■ కృష్ణాజిల్లా, హంసలదీవి గ్రామంలో చేపలు, రొయ్యల చెరువులకు అనుకూలమైన 5 & 20 ఎకరాల మాగాణి భూమి అమ్మకమునకు కలదు. ✆ 99590 60109, 97013 66275 [B-1210037]

SITE FOR SALE
■ గజం 12,500/-లకే కాకినాడలో గుడాలే అవుట్ స్థలములు అమ్మబడును. (రామేశ్వరం - కొత్తూరు) సంప్రదించండి. ✆ : 99593 12379 [1171780]

TO-LET
■ అద్దెకొరకు : రాజమండ్రి వెంకటేశ్వరనగర్ త్రిమూర్తి ఎన్‌క్లేవ్‌లో 1st Floor లో సెమి ఫర్నిష్డ్ 3 BHK Flat అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ : 79037 57988 [R-6252]

SERVICES
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6176]

■ కంపెనీ ప్రొవైడ్ అన్ని రకముల బిజినెస్ ప్రాపర్టీ, పర్సనల్ అగ్రికల్చర్, టేకోవర్ కొరకు DSA & ఏజెంట్స్ కావలెను. Salary+Commission, 9990752820. [T-193]

సినిమా వార్తల కోసం లాగ్ఆన్ అవ్వండి
www.sakshi.com

BUSINESS OFFER
■ Swastika Services Pvt. Ltd. కంపెనీ లో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117. [T-1200098]

■ మహిళలకు ఒక అవకాశం : వ్యాపారంలో రాణించాలి అనుకుంటున్నారా ? మీ వ్యాపారం మరింత లాభాసాటికి పెట్టుబడి అవసరమా ? మమ్మల్ని సంప్రదించండి.. మీ వ్యాపార భాగస్వామిగా ఉంటూ మీకు అవసరం అయిన పెట్టుబడి మేమే ఇస్తాము. షరతులు వర్తిస్తాయి. ఫోన్: 95355 24005 [V-11216]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2420]

Wanted
■ కాకినాడలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్‌లు, జీతం 12 వేలు, రాజమండ్రిలో సెక్యూరిటీ గార్డులు, జీతం 10 వేలు, డ్యూటీ 9 గంటలు. ✆ 83747 78269 [B-462]

■ రాజానగరంలోని మా సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గంటల డ్యూటీ. 12,500 జీతం. వయసు 18-50. సంప్ర: 72879 17477, 91829 64173 [L-798865]

■ SR Agrostech నెల్లూరు & రాజమండ్రి ఆఫీస్ నందు పని చేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. ఫోన్: 94925 83636 [B-1206429]

■ రాజానగరం GSL మెడికల్ కాలేజ్ ఎదురుగా గల హాస్టల్ నందు చేయుటకు టిఫిన్ మాస్టర్ కావలెను. కటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ : 97053 08886 [R-6262]

■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, P.G చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కూడా ఉంది. 7013216662 [G-48]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వంట మనుషులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12454]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926 [G-801026]

■ డ్వాక్రా మహిళలు, రిటైర్డ్, నిరుద్యోగులు పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ చేసి ఇవ్వండి. వీక్లీ పేమెంట్, సబ్సిడీ లోన్స్. 9491993545 [H-788454]

■ కష్టపడేవారు కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15000-40000/-, ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-751]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 20K, ఫోన్: 8977639662, 8977639663 [HA-765]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. :400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
అమలాపురం - 97057 49718, 9705347414, 9705346456, 9010299082
మండపేట : సెల్ : 99516 02941, రామచంద్రపురం : సెల్ : 99516 02936
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in అస్తి తనిఖీ కొరకు : 82494 83472
ఇ.-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీతలు, పార్టనర్స్ & హామీదారులు మరియు లీగల్ వారసులు : మెస్సర్స్ రాఘవ ఆక్వా ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్స్: 1) శ్రీ రెడ్ల వీర రాఘవరావు, 2) శ్రీమతి జల్లి సునీత, డోర్ నెం.16-9-96, దేగలవారి వీధి ఎదురుగా, రెస్ట్ హౌస్ రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) శ్రీ రెడ్ల వీరరాఘవరావు, తండ్రి: చిన్న నారాయణ మూర్తి, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఏడి కొత్త రోడ్డు, విశాఖపట్నం-530009, ఆంధ్రప్రదేశ్, 4) శ్రీమతి జల్లి సునీత, భర్త: సాగర్, డోర్ నెం.11-194, కార్మెల్ స్కూలు, నాగరాజు పేట, పాలకొల్లు పోస్టు మరియు మండలం-534260, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 5) శ్రీమతి రెడ్ల మంగా దేవి, భర్త: వీరరాఘవరావు, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఏడి కొత్త రోడ్డు, విశాఖపట్నం-530009, ఆంధ్రప్రదేశ్, 6) శ్రీమతి అచంట ధనలక్ష్మి, భర్త: నాగ సత్య శ్రీనివాస ప్రభాకర్, డోర్ నెం.16-3-23/1, గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వైపు, నరసాపురం-534275, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 7) శ్రీ జనకోటి శ్రీనివాసు, తండ్రి: తమ్మారావు, డోర్ నెం.1-8, కాపుల వీధి, గోరింట, పెద్దాపురం-533433, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 8) శ్రీ రెడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వీర రాఘవరావు, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఏడి కొత్త రోడ్డు, విశాఖపట్నం -530009, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది: 28-01-2022 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.25-10-2023 నాటికి రూ.3,53,12,356/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ఆస్తి వివరములు:
శ్రీమతి జల్లి సునీత గారి పేరున గల స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్టర్ ఆఫీస్, పాలకొల్లు మండలం, పాలకొల్లు రూరల్ గ్రామం & పంచాయితీ ఏరియా, పాలకొల్లు నాన్ మున్సిపల్ గ్రామం, ఆర్‌యస్.నెం.40/2లోని ఎ.3.84 సెంట్ల పూర్తి విస్తీర్ణంలో ఉత్తరం వైపు కొత్త ఆర్‌యస్ నెం.40/2ఎలోని ఎ.0.40 సెంట్ల పూర్తి విస్తీర్ణం లేదా 1936 చ॥గ॥ల నివాస స్థలం అందు అసెస్‌మెంట్ నెం.877, డోర్ నెం.11-70తో గల ఆర్‌సిసి & టిన్ షీట్ రూఫ్ భవనం శ్రీమతి జల్లి సునీత, భర్త : సాగర్ గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.66/2010, తేది: 05-01-2010, సెటిల్‌మెంట్ డీడ్ నెం.736/2019, తేది: 08-02-2019, రెక్టిఫికేషన్ డీడ్ నెం.1359/2019, తేది: 05-03-2019 ప్రకారం). డీడ్ ప్రకారం హద్దులు: తూర్పు: కాలువ గట్టు రోడ్డు అనగా పాలకొల్లు - వర్థమానిపాలెం రోడ్డు, పడమర: శ్రీ బొల్ల నరసింహమూర్తి గారి గోడౌన్ స్థలం, దక్షిణం: శ్రీ జల్లి సాగర్ గారి స్థలం, ఉత్తరం: శ్రీ బొల్ల నరసింహమూర్తి గారి స్థలం. వాస్తవంగా ఉన్న హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: కళ్యాణ మండపం, దక్షిణం: జల్లి సాగర్ గారికి చెందిన మిగిలిన స్థలం, ఉత్తరం: కళ్యాణ మండపమునకు దారి.
రిజర్వు ధర : రూ.2,30,00,000/- ధరావత్తు : రూ.23,00,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 22-11-2023 సమయం : మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 01-11-2023 నుండి 21-11-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, బిడ్డింగ్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004 ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు జనిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
తేది: 25-10-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా